విహారి తల్లి మనసు గ్రహించినట్టు తేలిగ్గానవ్వేశాడు. "ఆ అమ్మాయి పోపు పెట్టని ముద్దపప్పు అమ్మా. అందం తప్పింకేమీ లేదు. అత్తగారితో మాట్లాడడానికి కూడా అయిదు పరదాలు అడ్డుపెట్టుకుంటుంది" అని అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

** ** **

"నీకు అసలు బుద్ధి లేదే" కోప్పడింది సునాదమాల బామ్మని. "ఎవరేది ఇచ్చినా తీసేసుకోవడమే-"

"ఎవరో ఏమిటే -ఆ అబ్బాయిని చూస్తూంటే ఎంత ముచ్చటేస్తూంది" అంది బామ్మ.

"వయస్సులో వుంటే మీరే ప్రేమలో పడతానన్నట్టు న్నారే బామ్మగారూ" చురక అంటించింది పక్కనున్న స్నేహితురాలు.

బామ్మ తక్కువ తినలేదు.

కూడా. మా అక్కా- మా అమ్మా - అందరూ మొగవాడివల్లే నాశనం అయారు. నాకు ప్రేమ సంగతి చెప్పకు" మొహం చిట్లిస్తూ అంది సునాదమాల.

"పోనీ ఒక పని చెయ్యి. ఆ కుర్రాడెలాటివాడో పరీక్ష పెట్టు. నీ కోసం ఎంత కష్టపడగలడో చూడు. అతడి ప్రేమ నిజమయితే నువ్వు ప్రేమించెయ్!"

"నాకు పరాయి మొగాళ్ళతో మాట్లాడాలంటేనే భయం. రిజిస్టర్డ్ పోస్ట్ సంతకం పెట్టవలసి వచ్చినా, పోస్ట్ మాన్ కుర్రాడయితే కాళ్ళు వణుకుతాయి."

"ఎదురుపడి మాట్లాడకు."

"ఎదుట పడకుండా ఎలా మాట్లాడటం?"

"ఫోన్ ద్వారా"

"బాబోయ్. వద్దులేవే-"

"ఏదో నవలలో హీరోయిన్ ఇలాగే ఏడిపిస్తుంది.

రచనా & రసానుభూతిలో తేలించే మధుర కావ్యం. అలాంటి కలం ద్వారా మరో ఆణిముత్యాన్ని మా జ్యోతి అందించడం ఆనందదాయకం.

—కొంగర ఉమామహేశ్వరరావు, తెనాలి

యండమూరి వీరేంద్రనాథ్‌గారి 'ఆఖరి పోరాటం' సీరియల్ ప్రారంభంలోనే ఎంతో అద్భుతంగా వుంది. రెండవ సంచిక మార్కెట్‌లోకి రావడమే మొదటి ప్రతి తీసుకోవాలనే ఉత్సుకత, ఆత్రుత కలుగుతున్నాయి. ఆయన శైలికి ఆయనే సాటి. సీరియల్ చదువుతున్నంతసేపూ ప్రపంచాన్నే మరిచిపోతున్నాం. 'సునాద మాల' అచ్చమైన తెలుగు పేరు. బాగుంది.

—కొడాలి రమేష్, చిన ఓగిరాల

'ఆఖరి పోరాటం' సీరియల్ ఉత్కంఠభరితంగా సాగిపోతోంది. ఈ నవలామాలికలోని పాత్రలన్నిటికీ ఒక విశిష్టతను సమకూర్చారు రచయిత. ప్రతి పాత్రకి ఒక ప్రత్యేకతను సంతరించడం ఒక్క యండమూరి వీరేంద్రనాథ్ గారికే చెల్లుతుంది. స్మాల్ బన్‌ని గుర్తు తెలియని వ్యక్తులు దారిమళ్ళించి సి.ఎం.ని బెదిరించడం ఆందోళన కలిగించింది. వచ్చే వారం 'జ్యోతి' కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాము.

—ఐరేని శ్రీనివాస్‌గౌడ్, రామాయంపేట

అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్ గారి 'ఆఖరి పోరాటం' మొదటి వారంలోనే నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. యండమూరిగారి శైలిలోని వైవిధ్యం ఇందులో స్పష్టంగా తెలుస్తోంది. ఇందులో నన్ను ఎంతగానో ఆకట్టుకున్న పాత్ర చీకటి ప్రపంచపు అధినేత అనంతానందస్వామివారిది. ఇంద్రజాలము, సెంటిమెంట్ అనేవి ఆయుధాలుగా వీరు మన దేశానికి కీడు చేస్తున్నారు. —కె. సురేష్, హైదరాబాద్

మా అభిమాన రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్‌గారి "ఆఖరి పోరాటం" సీరియల్ తొలి సంచిక (25-9-87) నుంచే మమ్మల్ని రంజింప చేసింది. ఇంత మంచి సీరియల్‌ను అందచేస్తున్న రచయితకు, ప్రచురిస్తున్న మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుటకు సంతోషిస్తున్నాను.

—శివరాం, ఖానాపూర్

"మీ వయసులోవున్న వారు మాలా ఆలోచిస్తుంటే, మేం మీలా ఆలోచించక తప్పతుందా అమ్మా" అంది.

ఆవిడ లోపలికి వెళ్ళాక "ఇంతకీ ఎవడే ఆ హీరో? పేరేమిటి?" అని అడిగింది స్నేహితురాలు.

"విహారి అని... నాటకం రోజు, తరువాత మళ్ళొక సారి చూసానంతే-"

"ఏమన్నాడు? ఈ ఛాన్సే ప్రేమలోకి దిగితే అంతకన్నా అదృష్టవంతుడు ఇంకెవరూ వుండర న్నాడా?"

"ఊరుకోవే. జరిగింది తల్చుకుంటేనే నాకు వళ్ళంతా కంపరంగా వుంది."

"నేనయితే, అలాంటి వాడెవడయినా నా కోసం అంత రిస్కు తీసుకుంటే వెంటనే ప్రేమించేస్తాను"

"నాకిటువంటి ప్రేమల మీద నమ్మకం లేదు"

"ప్రేమలో పడక ముందు ఎవరైనా ఇలాగే అయారు. ఒకసారి పడి చూడు తెలుస్తుంది."

"నాకు మొగాళ్ళంటే భయం. అంతేకాదు అసహ్యం

అఫ్ కోర్స్ అది దుఃఖాంతమనుకో-పాపం ఆ కుర్రవాడు నీకోసం అంత కష్టపడ్డప్పుడు, కాస్త కనికరించటం ఆడదానిగా నీ ధర్మం."

"ఇంకా నయం. కనికరించి పడక వేసి పాలగ్లాసు ఇమ్మనలేదు."

"పెళ్ళయ్యాక అవన్నీ ఎలాగూ తప్పవనుకో. అసలు పెళ్ళివరకూ వస్తాడా రాడా అన్నది నిర్ణయించాలి."

"వచ్చినా, నాలాటి తెలివితక్కువ దాన్ని, భయస్తు రాలిని చూసి పారిపోతాడు."

"తెలివీ, ధైర్యం వున్నాయని నిరూపించు ఫోన్లో"

"అబ్బ వద్దులేవే" అంది సునాదమాల తిరస్కరిస్తున్నట్టు.

మరికొంచెం సేపు వాదించి విసుగొచ్చి కమల వెళ్ళిపోయింది.

అప్పుడు పడింది సునాదమాల దృష్టి విహారి పంపిన ప్యాకెట్‌మీద. అయిష్టంగానే విప్పింది.

లోపల పది పన్నెండు పుస్తకాలున్నాయి. అన్నీ



గీత్‌మాల క్యాసెట్ గెలుచుకున్న కాలమ్ దాటని కథ

ప్రఖ్యాత వాస్తవ చిత్రీకరణ డైరెక్టర్‌గారి "నిజం" చిత్రం ప్రీవ్యూ హాలులో ప్రారంభ మైంది ఆ రోజు ఆయన నూరవ చిత్రంగా.

జనం అంతా ఓపిగ్గా, తీరిగ్గా చూస్తు న్నారు ఆబగా, గిట్టుబాటు సీన్ల కోసం. మొదటి సీను- కథానాయకుడు హాల్లో సోఫాలో ఉస్సు రుస్సు రంటూ కూచున్నాడు. లోపల్నించి నాయిక వచ్చింది. 'హల్లో! రాం! ఎంత సేప యింది వచ్చి? వుండు పాలు తెస్తాను' అంటూ లోపలికి పరిగెత్తింది. పాలు తెస్తానన్నప్పుడు ఆమె వక్షస్థలంపై కెమెరా క్షణ కాలం నాట్యం చేసింది. హాల్లో ప్రేక్షకుల కేరింతలు- పైకప్పు లేచిపోయినంత పనయింది.

## (హ)హార్ట్ ఫిలిమ్

కెమేరా హీరోయిన్ వెనకాతలే పరుగుపెట్టింది.

వంటింట్లో అలమారుపై క్లోజప్. నాయిక చేతుల్లో మరో క్లోజప్.

నాయిక చేతులు అగ్గి పెట్టె, పాలగిన్నె అందుకున్నాయి, ప్రక్కన పెట్టాయి. నాయిక నింపాదిగా దొడ్లోకి నడిచింది. నిదానంగా నిజంగారి కెమేరా కూడా నడిచింది.

చీకటి... ముళ్ళపొదలు... కీచురాళ్ళ చప్పుడు, విషాద సంగీతం. ప్రేక్షకులలో తీరని ఉత్కంఠ... హాల్లో సూది పడినా వినపడేంత చప్పుడు... నాయిక నింపాదిగా అక్కడున్న స్టవ్వు తీసికొని యింట్లోకి నడిచింది. కెమేరా స్టవ్‌పై నాట్యం. స్టవ్ మండుతోంది... నాయిక ముఖంపై క్లోజప్... చెమట బిందువులు తప్ప మరేం కనబడకుండా...... కొన్ని క్షణాలు శ్మశాన నిశ్శబ్దం. నాయిక పాలగిన్నె దింపింది. చక్కెర వేసింది... ఫ్లాస్కులో పోసింది... జనం లో నిట్టూర్పులు... తాపీగా వరండాలోకి నడి చింది. కెమేరా ఆమె వెనకే విశ్వాసపాత్రంగా అనుసరించింది. నాయకుడికి పాలు అందించ బద్దాయి. నాయిక వయ్యారంగా నిలబడింది.

"బ్రహ్మాండంగా వున్నాయి" తృప్తిగా నాయకుని డైలాగ్.

"మరో గ్లాసు తేనా?" నాయిక ఆరా టంగా...

"వద్దు బాబోయ్-" హాలంతా కిరాయి జనం హాహాకారాలు, ఆర్తనాదాలు. నింపాదిగా బాల్కనీలో కూచుని 'నిజం' సినిమా చూస్తున్న శతదినోత్సవ దర్శకుని మొహం మాడింది.

—"సుచంద్ర"